క్లుప్తంగా

ఆరోగ్యమే మహాభాగ్యం



మాట్లాడుతున్న రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి

గుమ్మఘట్ట: ఆరోగ్యానికి మించిన సంపద లేదని, ఆరోగ్యమే మహాభాగ్యమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి అన్నారు. మండలంలోని 75 వీరాపురం ఆర్డీటీ పాఠశాలలో వీ.ట్రస్ట్ ఆధ్వర్యంలో అమీలియా హాస్పిటల్ సౌజన్యంతో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె రోగులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హితవు పలికారు. ఈసందర్భంగా 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 35 మందికి ఆపరేషన్లు అవసరమని వైద్యుడు తిప్పేస్వామి తెలిపారు. వైద్యులు, ట్రస్టు సభ్యులు విజయుడు, జబీవుల్లా , విజయ్, దిలీప్, రోజా, వాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గేమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట



దుర్గేమ్మ దేవి

కణేకల్లు: మండలంలోని జక్కలవడికి గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన దుర్గేమ్మ దేవి ఆలయంలో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతి, ఆకుపూజ, మహామంగహారతితో పాటు పూజలు చేపట్టారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, చిత్రాల కుటుంబ సభ్యులు, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవరెడ్డి నాయకులు సోమిరెడ్డి, రఘురామిరెడ్డి, శివరామిరెడ్డి, చిత్రాల వెంక్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సోమిరెడ్డి, గిర్రప్పరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వారపుసంత పరిశీలన



మాట్లాడుతున్న డీఎల్‌పీఓ రఘురామరావు

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో వారపుసంతను డీఎల్‌పీఓ రఘురామరావు శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో ప్రతి మంగళవారం నిర్వహించే వారపు సంతలో సౌకర్యాలు ఎలా ఉన్నాయో వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. వారపు సంత జరిగే ప్రదేశం చాలా ఇరుక్కుగా ఉందని, కొంతమంది వ్యక్తులు ప్రభుత్వ భూమిని ఆక్రమించి ముందుకు దుకాణాలు కట్టుకున్నారని పలువురు డీఎల్‌పీఓ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన మాట్లాడుతూ వారపు సంత జరిగే ప్రదేశాన్ని సర్వే చేయించి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ విజయమ్మ, మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల పంపిణీ



ఇప్పేరులో పీవీసీ పైపులను పంపిణీ చేస్తున్న ప్రణయ్ కుమార్ రెడ్డి

కూడేరు: ప్రధాన మంత్రి కృషి సంచాయి యోజన పథకం కింద డ్వామా ద్వారా వాటర్ షెడ్ పథకం కింద 80 శాతం సబ్సిడీతో మంజూరైన వ్యవసాయ పనిముట్ల పంపిణీని శుక్రవారం ఇప్పేరులో రైతులకు యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్ రెడ్డి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్ద పీట వేశారన్నారు.సబ్సిడీతో ఇప్పేరు పంచాయతీకి సుమారు రూ.19 లక్షల విలువ చేసే స్ప్రేయర్లు, పీవీసీ పైపులు, స్పింక్లర్లు, టార్పాలిన్లు, ట్రాక్టర్ పనిముట్లు మంజూరయ్యాయన్నారు. వాటర్ షెడ్ చైర్మన్ రాగే క్రిష్టప్ప, ఎంపీపీ నారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, సర్పంచ్ ఓబులేసు,ఎంపీటీసీ సభ్యుడు రమేష్, మండల కో–ఆప్షన్ సభ్యుడు సర్దార్‌వలి, నాయకులు బైరెడ్డి రామచంద్రారెడ్డి, తుప్పటి హరీష్, తిమ్మారెడ్డి, సుబ్బయ్య, రామాంజనేయులు, ధనుంజయ్య, పుల్లన్న, డ్వామా పీఓ రమేష్, టీఓ విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆవుల మృతి

బొమ్మనహాళ్: మండలంలోని చంద్రగిరిలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షాక్‌తో రెండు ఆవులు మృతి చెందాయి. రైతు కురుబ గంగాధరకు చెందిన రెండు ఆవులు ఇంటి వద్ద మేత మేస్తూ ఉండగా.. విద్యుత్ వైర్లు తెగి మీదపడడంతో ఆవులు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరాడు.

వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎంపీ తలారి రంగయ్య
- వలంటీర్లకు ఘన సన్మానం



వలంటీర్లను సత్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, ఎంపీ రంగయ్య

ఉరవకొండ: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి, ఎంపీ తలారిరంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక తొగట వీర క్షత్రియ కల్యాణ మండపంలో ఉరవకొండ పట్టణ, రూరల్ సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు సన్మాన సభ నిర్వహించారు. ముందుగా తమకు అవకాశం కల్పించి పేదలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలె తెలుపుతు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ మాజీ ఎమ్మెల్యే, ఎంపీ సమక్షంలో వలంటీర్లు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ చంద్రమ్మ, వైఎస్ ఎంపీపీ నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నేరుగా ప్రజల ఖాతాలకు సంక్షేమ పథకాల కింద నగదు చెల్లించి అవినీతి రహిత పాలన కొనసాగిస్తోందన్నారు. నాలుగేళ్ల పాలనలో అర్హులందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వలంటీర్లకే దక్కుతుందన్నారు. రోజూ సీఎం వైఎస్ జగన్‌తోపాటు వలంటీర్ వ్యవస్థపై విషం జిమ్ముతున్న ప్రతిపక్ష టీడీపీ, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వలంటీర్లు గ్రామాల్లో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా రూ. 3,000 కోట్ల ఖర్చు పెట్టామన్నారు. ఎంపీ మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఆదర్శ రైతులు, జన్మభూమి కమిటీ సభ్యులు ప్రజలను దోచుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో 2.66 లక్షల మంది వలంటీర్లు ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. అనంతరం వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, జెడ్పీటీసీ సభ్యురాలు ఏసీ పార్వతమ్మ, పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు వీరన్న, సర్పంచ్ మీనుగ లలితమ్మ, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, మార్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా తదితరులు పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి పెద్దపీట



రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహం పక్క నుంచి ఇంద్రానగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి వరకూ జెడ్పీ నిధులతో మంజూరైన రోడ్డు నిర్మాణ పనులకు జెడ్పీటీసీ సభ్యురాలు ఏసీ పార్వతమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామితో కలసి ఆయన భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో జెడ్పీ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితమ్మ, ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఓబన్న, అంగదాల ఆంజి, సచివాలయ కన్వీనర్ ఆసీఫ్, పీఆర్ జేఈ మధు, టీఏ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లతో నేడు మంత్రి సమావేశం

కళ్యాణదుర్గం: నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం, శెట్టూరు, కంబదూరు, కుందుర్పి, బ్రహ్మసముద్రం మండలాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లతో మంత్రి ఉషశ్రీచరణ్ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని మండలాల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పనిసరిగా శనివారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కోరారు.

నేడు వ్యవసాయ పరికరాల పంపిణీ

రాయదుర్గం రూరల్: మండలంలోని డి.కొండాపురంలో శనివారం ఉదయం 11 గంటలకు మైక్రో వాటర్ షెడ్ పథకం ద్వారా రైతులకు వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డబ్ల్యూసీసీ ప్రాజెక్ట్ అధికారి శ్రీ విద్య శుక్రవారం తెలిపారు. ఉత్పాదక పెంపుదలలో భాగంగా రైతులకు పరికరాలు అందించే ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు హాజరుకావాలని ఆమె కోరారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

విడపనకల్లు: మండలంలోని హావళిగి బీసీ, ఎస్సీ కాలనీలో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచు గీతమ్మ, ఎంపీటీసీలు కళావతి, రాజమ్మ శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత గ్రామీణ ప్రాంతాల్లో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని భరత్‌రెడ్డి అన్నారు. ఒక్క హావళిగిలోనే నాలుగేళ్లలో సీసీ రోడ్లు, బీటీ రోడ్లుకు దాదాపు రు.కోటి దాకా ఖర్చు చేసిన ఘన చరిత్ర ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.

9లోపు 'వైఎస్సార్ బీమా' నమోదు పూర్తి చేయాలి

కూడేరు: పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు సమష్టిగా పని చేస్తూ ఈ నెల 9లోపు వైఎస్సార్ బీమా నమోదును పూర్తి చేయాలని ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషా సూచించారు. వైఎస్సార్ బీమా నమోదుపై శుక్రవారం ఎంపీడీఓ తన చాంబర్‌లో వెల్ఫేర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. 18 – 70 మధ్య వయస్సు ఉండి, బియ్యం కార్డు కల్గినవారు, ప్రాథమికంగా సంపాదించే వ్యక్తి ఈ బీమా పథకానికి అర్హులన్నారు. సర్వే పక్కాగా చేపట్టి అర్హులను యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. నమోదులో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

5న పర్యావరణ దినోత్సవ ర్యాలీ

కుందుర్పి: మండంలోని నిజవల్లిలో ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆర్డీటీ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, మహాసభ నిర్వహించనున్నట్లు ఆర్డీటీ ఎస్టీఎల్ రామకృష్ణ శనివారం తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమానికి ఆర్డీటీ ఎకాలజీ డైరెక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమారి, ఎంపీడీఓ నారాయణస్వామి, వ్యవసాయ సిబ్బంది హాజరవుతారన్నారు.

రైతు పక్షపాతి సీఎం జగన్



ఉరవకొండ: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, పార్టీ నాయకులు



విడపనకల్లు: సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, ప్రజాప్రనిధులు

ఉరవకొండ/విడపనకల్లు/గుమ్మఘట్ట/వజ్రకరూరు: రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, నాలుగేళ్లలో రైతుల శ్రేయస్సు కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో చేశారని మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ బోయ సుశీలమ్మ, వైఎస్సార్‌సీపీ కిసాన్ సెల్ రాష్ట్ర నాయకుడు మూలగిరిపల్లి ఓబన్న, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కొడిగి గోవిందు అన్నారు. శుక్రవారం ఉరవకొండలోని పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో రైతు భరోసా పెట్టుబడి సాయం అందించినందుకు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని ధృఢంగా విశ్వసిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా నాలుగో ఏడాది పెట్టుబడి సాయం అందించారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంపీటీసీ ఈశ్వరబాబు, హనుమప్ప, ప్రసాద్, ముద్దాలపురం రాజు, రామాంజనేయులు, రమేష్, లింగన్న పాల్గొన్నారు.

- విడపనకల్లు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి చిత్రపటానికి రైతుల సమక్షంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ సభ్యుడు హనుమంతు శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. సీఎం రైతులకు పెట్టుబడి సాయం కింద నగదు జమ చేయడంపై రైతులు సంబరాలు చేసుకున్నారు. అలాగే పాల్తూరు ఆర్‌బీకేలో రైతుల సమక్షంలో సొసైటీ చైర్మన్ శ్రీరాములు, సచివాలయ కన్వీనర్ పి.నాగరాజు, గంగన్న ఆధ్వర్యంలో సీఎం జగన్ చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, మాజీ సర్పంచు భీంరెడ్డి, విద్యాకమిటీ చైర్మెన్ గిరిబాబు, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సుంకన్న, నాయకులు హంపయ్య, దేశాయ్ సిద్దార్థ, సర్పంచులు రామాంజనరెడ్డి, కేశన్న, భీంరావు, సురేష్‌యాదవ్, శ్రీరాములు, ఉమాశంకర్, నాగరాజు, దాసరి వెంకటేశులు పాల్గొన్నారు.
- గుమ్మఘట్ట మండలంలోని పూలకుంటక్రాస్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వరుసగా నాలుగో ఏడాది రైతు భరోసా నగదు ఖాతాలో పడడంతో అన్నదాతలు సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, సర్పంచ్‌లు రాధమ్మ, రాజేష్, పార్టీ మండల కన్వీనర్ బోయ మంజునాథ,ఎ స్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, ఎంపీటీసీ గోవింద, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, కాంట్రాక్టర్ ఆర్టీ కాంతారెడ్డి, నాయకులు హనుమప్ప, కురుబ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు, కె.ఎం.రాజు, తిప్పేస్వామి, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.
- వజ్రకరూరు మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రాచన్నగౌడ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమావత్‌దేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిదంబరి, పార్టీ ఉపాధ్యక్షుడు ఉస్మాన్, నాయకులు రాకెట్ల బాబు, రామక్రిష్ణ, కిష్టన్న, ప్రభుదాస్, కిరణ్‌కుమార్, రామాంజనేయులు, లింగరాజు పాల్గొన్నారు.



వజ్రకరూరు: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం



గుమ్మఘట్ట: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్

సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: అధికారం కోసం మాటమార్చే రాజకీయ వ్యభిచారులైన చంద్రబాబు, కాలవ శ్రీనివాసుల మాటలు నమ్మి మోసపోవద్దని, సంక్షేమం కోసం పాటు పడే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా ఉండాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని మల్లాపురం గ్రామంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, సర్పంచ్ వెంకటలక్ష్మమ్మతో కలిసి శుక్రవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల పథకాల్లో భాగంగా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసి, వారి ఆర్థిక స్వావలంబనకు కృషి చేస్తున్నారని తెలిపారు. గత ఐదేళ్ల టీడీపీ పాలనలో చంద్రబాబు అండ్ కో రూ.కోట్లు దోచుకున్నారన్నారు. అధికారంలోకి రావడం కోసం అలవికాని హామీలిచ్చి, గద్దెనెక్కాక ఒక్కహామీని కూడా అమలు చేయకుండా ప్రజలను వంచించిన గజదొంగ తుప్పునాయుడు అని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో నీచ , నికృష్ట, దుర్మార్గపు పనులు, అవినీతి , అక్రమాలకు పాల్పడి అడ్డంగా దోచుకున్న మాజీ మంత్రి కాలవ కూడా రాజకీయ వ్యభిచారిగా, స్పీడ్ బ్రేకర్ల సుందరాం గుడిగా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు.అలాంటి దుష్టుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు విన్నవించారు. నిరంతరం సంక్షేమం కోసం పాటు పడే వైఎస్ జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రేకులకుంట శివారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, స్టోర్ డీలర్ శివారెడ్డి, వెంకటరెడ్డి, నాగరాజ రెడ్డి, ద్రోణాచలం రెడ్డి, సత్తిరెడ్డి, మెచ్చిరి చంద్ర, బండి శ్రీకాంత్ , చదం గొల్లలదొడ్డి తిప్పేస్వామి తో పాటు ఎంపీడీఓ కొండయ్య, పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు, సచివాలయ సిబ్బంది , వలంటీర్లు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమానికి కృషి



రాయదుర్గం లో యంత్ర సేవా పథకాన్ని ప్రారంభిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: అన్నదాతల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా మేళాలో పాల్గొని వైఎస్సార్ యంత్రసేవా పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ పథకం కింద మంజూరైన 39 ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లను వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, పార్టీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, ఏడీఏ లక్ష్మానాయక్‌తో కలసి విప్ రైతులకు అందజేశారు. అనంతరం జెండా ఊపి ట్రాక్టర్ల ర్యాలీని ప్రారంభించారు. శాంతినగర్ వరకు ట్రాక్టర్ నడిపి రైతులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విప్ కాపు విలేకర్లతో మాట్లాడారు.. మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయంలో సీఎం జగన్ విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. సాగులో ఖర్చులు తగ్గించేందుకే యాంత్రీకరణ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆర్‌బీకేల ద్వారా ఏర్పాటైన రైతు గ్రూపులకు 40 శాతం రాయితీతో పథకాన్ని సద్వినియోగ పరిచేలా కృషి చేశారన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే రాయితీ ద్వారా యంత్రాలు అందేవన్నారు. ఇప్పుడా పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. విత్తునుండి విపత్తుదాక రైతుకు అన్నీ విధాల రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకంలో భాగంగా పెట్టుబడి సాయాన్ని సీఎం వైఎస్ జగన్ నేరుగా రైతు ఖాతాలకే జమచేశారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్నీ మండలాల్లోనూ రైతులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కణేకల్లు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విప్ కాపు హాజరై సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి సీఎం జగన్ పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేష్, మాజీ ఎంపీపీ అలేరు రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు నాగిరెడ్డి, మండల కన్వీనర్ కేశవరెడ్డి, రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పచ్చ నాయకుల డ్రామా బట్టబయలు



మాట్లాడుతున్న గోవిందవాడకు చెందిన గురుదాసు, నాగరాజు

రాయదుర్గం: బొమ్మనహాళ్ మండలం గోవిందవాడలో పచ్చనాయకులు ఆడిన డ్రామా బట్టబయలైంది. ఎంతో వ్యయ ప్రయాసాలతో దుష్ట చతుష్టయం ఏకమై కదిలినా చిట్ట చివరగా వారి ప్లాన్ మొత్తం అట్టర్‌ఫ్లాప్ అయింది. వివరాల్లోకెళ్లితే.. రెండు రోజుల క్రితం గోవిందవాడ లో విప్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఆ గ్రామంలో గురుదాస అనే వ్యక్తి ఇంటివద్ద కెళ్లగా వారు బీమాపై నిలదీశారని, ఆక్రోశంతో ఊగిపోతూ విప్ వారిని అసభ్య పదజాలంతో మాట్లాడారని ఎల్లోమీడియా తప్పుడు రాతలు సంధించింది. దీంతో వారు బయటకొచ్చి ఈ తప్పుడు రాతలపై కుండబద్దలు కొట్టారు. అనవసరంగా చేస్తున్న రాద్ధాంతాన్ని చూసి వారు జీర్ణించుకోలేక శుక్రవారం వీడియో విడుదల చేశారు. వీడియోలో వారు ఏం మాట్లాడారంటే.. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటివద్దకు వచ్చారు. తమ్ముడు చనిపోయిన బాధలో కొన్ని విషయాలు అడిగాం. ఎమ్మెల్యే కూడా బాగ రెస్పాన్స్ అయ్యాడు. బీమా రాలేదనే నెపంతో ఆవేశంతో మేము దుర్భాషలాడాం. ఈ విషయంలో క్షమించాలని ఎమ్మెల్యేను కోరుతున్నాం. ఏదో జరిగిపోయినట్టు ఎల్లోమీడియా అసభ్యకరంగా దుష్ప్రచారం చేసింది. కుటుంబ పెద్దకు మాత్రమే బీమా వర్తిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాన్ని సక్రమంగా అందాయన్నారు. కాగా తనపై కుట్రలు చేసిన వారందరి ముఖానికి మసిపూసినట్లైందని విప్ కాపు మండిపడ్డారు.

తాగునీటి సమస్య పరిష్కారం



తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కణేకల్లు: మండలంలోని జక్కలవడికి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు అందిస్తానని, మాట ఇచ్చిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి శుక్రవారం నిలబెట్టుకున్నారు. జక్కలవడికిలో విప్ గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించిన సమయంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి స్వచ్ఛమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు విన్నవించారు. వారి విజ్ఞప్తి మేరకు విప్ సొంత డబ్బు రూ.5 లక్షలు వెచ్చించి మినరల్ ప్లాంట్ నిర్మించారు. వైఎస్సార్ సుజల శుద్ధ తాగునీటి కేంద్రాన్ని సర్పంచ్ దంపతులు శారదమ్మ, హనుమంతరెడ్డి, ఎంపీటీసీ వెంట్రామిరెడ్డితో కలసి విప్ ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ కేశవరెడ్డి, ఎంపీటీసీ వన్నూరుసా, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వంద్రప్ప, సర్పంచ్‌లు ఫణీంద్ర గౌడ్, భాస్కర్ రెడ్డి, కేనిగుంట రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గిర్రపరెడ్డి, టైలర్ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పండ్ల మొక్కల సాగుకు దరఖాస్తు చేసుకోండి

కుందుర్పి: ఉపాధి పథకం కింద డ్రైల్యాండ్ హార్టికల్చర్ పథకం ద్వారా పండ్లమొక్కలు పెంచేందుకు ఆసక్తి ఉన్న చిన్న సన్న కారు రైతులు ఈనెల 5లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ రామచంద్ర శుక్రవారం సూచించారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం 350 ఎకరాల వరకూ డ్రైల్యాండ్ హార్టికల్చర్ కింద పండ్లతోటలు పెంచుకునేందుకు అనుమతి ఇచ్చిందన్నారు.

పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయండి

కుందుర్పి: చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని కంబదూరు ఐసీడీఎస్ సీడీపీఓ అక్కమ్మ, సూపర్‌వైజర్ లక్ష్మీదేవి సూచించారు. శుక్రవారం కుందుర్పిలో అప్పిలేపల్లి, కుందుర్పి సెక్టార్లకు సంబంధించిన అంగన్‌వాడీ సిబ్బందికి పౌష్టికాహారం పంపిణీ చేసి, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ సెంటర్లు తెరవాలన్నారు. జూలై 1 నుంచి గర్భిణులు, బాలింతలకు ఇళ్ల వద్దకే వెళ్లి పౌష్టికారం సరుకులు అందజేయాలన్నారు.

వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం: మండలంలోని బోరంపల్లి సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాలయ్యాయి. కుందుర్పి మండలం ఎర్రగుంట గ్రామానికి చెందిన హనుమంతరాయుడు ద్వి చక్ర వాహనంలో అనంతపురం నుంచి సొంతగ్రామానికి వస్తున్నాడు. బోరంపల్లి వద్దకు రాగానే రోడ్డుపై కుక్క అడ్డువచ్చి బైకు అదుపుతప్పి కిందపడ్డాడు. గాయపడిన అతడిని స్థానికులు 108లో కళ్యాణదుర్గం ఆస్పత్రికి తరలించగా.. వైద్యుల సూచన మేరకు అనంతపురం ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీవనోపాధుల పెంపే లక్ష్యం

కళ్యాణదుర్గం: మహిళల జీవనోపాధుల పెంపే ఏఎఫ్ ఎకాలజీ లక్ష్యమని ఆ సంస్థ డైరెక్టర్ వైవీ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఏఎఫ్ ఎకాలజీ ఫీల్డ్ కార్యాలయంలో సస్య మిత్ర గ్రూప్ మహిళ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి కళ్యాణదుర్గం, బెళుగుప్ప, శెట్టూరు, కుందుర్పి నాలుగు మండలాల నుంచి సస్య మిత్ర గ్రూప్‌ల నుంచి సుమారు 148 మంది మహిళలు హాజరయ్యారు. అనుపమ సత్యనాదెళ్ల, ఏఎఫ్ ఎకాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలకు జీవనోపాదులు, వ్యాపారాలపై జూమ్‌కాల్స్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎఫ్ ఎకాలజీ సంస్థ సీటీఓ కో ఆర్డినేటర్ భాస్కర్ బాబు, నాలుగు మండలాల టీమ్ లీడర్స్, ఏఎల్‌పీ అసోసియేట్స్, ఎస్‌టీఓలు పాల్గొన్నారు.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్యాయత్నం

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన బోయ ప్రతాప్ అనే వ్యక్తి మద్యానికి కుటుంబ సభ్యులు డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్యాయత్నం చేశాడు. వివరాలు.. శుక్రవారం మద్యం తాగేందుకు డబ్బు కావాలని అడిగాడు. కుటుంబ సభ్యులు ఇందుకు ససేమిరా అనడంతో .. పొలంలో చెట్టుకు ఉరివేసుకోబోయాడు. చెట్టు కొమ్మ ఒక్కసారి కూలిపోవడంతో ప్రతాప్ కిందపడ్డాడు. గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు అతడిని కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించగా.. వైద్యుల సూచన మేరకు అనంతపురం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.